పాఠశాలల నిర్వహణకు అమ్మ ఆదర్శ కమిటీలు

- చైర్‌పర్సన్‌గా గ్రామ సంఘం అధ్యక్షురాలు, కన్వీనర్‌గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు
- సభ్యులుగా ప్రతి తరగతి నుంచి ముగ్గురి ఎంపిక

అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న ఎంపీడీవో (ఫైల్)

కులకచర్ల, ఏప్రిల్ 4 : విద్యాకమిటీల స్థానంలో అమ్మ ఆదర్శ కమిటీల పేర కొత్తగా కమిటీలను ఏర్పాటు చేసేందుకు ప్రభు త్వం ఉత్తర్వులను జారీ చేసింది. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల నిర్వహణ బాధ్యత పూర్తిగా అప్పగించేందుకు అధి కారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ కమిటీల ద్వారా ప్రతి పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికా రులు కృషి చేస్తున్నారు. ముఖ్యంగా మహిళా సంఘాల పాత్ర ఈ కమిటీలలో ఎక్కువగా ఉండనున్నది. గ్రామ స్నేహ సంఘాల ద్వారా బాధ్యతలు నిర్వహించేందుకు ఏర్పా ట్లు చేస్తున్నా రు. అమ్మ ఆదర్శ కమిటీల్లో గ్రామ సంఘం అధ్యక్షురాలు చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. కన్వీనర్‌గా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉంటారు. వీరి పేరునే అమ్మ ఆదర్శ కమిటీల బ్యాంక్ ఖాతాలను ప్రారంభించనున్నారు. దీంతో పాటు ప్రతి పాఠశాలలో ఉన్న తరగతుల వారిగా ప్రతి తరగతికి ముగ్గురు విద్యార్థుల తల్లులను కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తారు. వీరి ద్వారా పాఠశాల నిర్వహణ, సమస్యల పరిష్కారం వంటి పనులు పూర్తి స్థాయిలో నిర్వహిస్తారు. ముఖ్యంగా పాఠశాలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని కమిటీ ద్వారా పరిష్కారం చేస్తారు. తాగునీటి సమస్య, బాలికలకు, బాలురకు విడివిడిగా మరుగుదొడ్లు, ప్రతి గదికి విద్యుత్ సౌకర్యం తదితర సమస్య లను పరిష్కరించేందుకు కమిటీ సభ్యులు కూర్చొని నిర్ణయాలు చేసి సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికలను అధికా రులు సిద్ధం చేస్తున్నారు.

ఇప్పాయిపల్లి పాఠశాలలో కమిటీని ఎన్నిక చేస్తున్న అధికారులు (ఫైల్)

65 పాఠశాలల్లో కమిటీలను ఏర్పాటు చేశాం

మండలంలో 67 పాఠశాలలు ఉండగా రెండు పాఠశాలలు మూతపడ్డాయి. మిగిలిన 65 పాఠ శాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేశాం. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్వీనర్‌గా, గ్రామ సంఘం అధ్యక్షురాలు చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. వారి పేరనే ఖాతాలను ఓపెన్ చేయిస్తున్నాం.

– అబీబ్‌హైమద్, ఎంఈవో కులకచర్ల

అల్లాపూర్‌లో కమిటీ సభ్యులతో పాఠశాల పరిస్థితిని పరిశీలిస్తున్న ఎంపీడీవో (ఫైల్)

నీటి ఎద్దడి లేకుండా చూడాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కరుణ

బషీరాబాద్, ఏప్రిల్ 4 : గ్రామాల్లో తాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కరుణా అజయ్‌ప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమా వేశం నిర్వహించారు. సమావేశానికి వివిధ గ్రామాల ఎంపీటీసీలు, ప్రత్యేకాధికారులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో గ్రామాల్లో ప్రత్యేక పాలన కొనసాగుతున్నదని, ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడా ల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వేసవి కాలంలో ప్రజలు, మూగజీవాలకు తాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. మంచి నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రజలు ఎవైనా సమస్యలు వివరిస్తే వాటిని పరిష్కరించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఉపాధి హామీ కూలీ లకు అవసరమైనా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఎండదెబ్బ తగలకుండా ప్రత్యేక జాగ్రత్తలు వహించాలన్నారు. జడ్పీటీసీ శ్రీనివా స్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులకు సహకరించాలని కోరారు. కరెంట్, తాగు నీటి సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలని, సమస్య తీవ్రమైనదిగా ఉంటే తమ దృష్టికి తెవాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యే కాధికారి తిరుపతి, ఉప తహసీల్దార్ వెంకటయ్య, ఎంపీవో రమేశ్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి

బొంరాస్‌పేట, ఏప్రిల్ 4 : వేసవిలో ఎండలు తీవ్రంగా ఉన్న దృష్ట్యా ప్రజలు, చిన్న పిల్లలు, ఉపాధిహామీ పనులు చేసే కూలీలు, వృద్ధులు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారి హేమంత్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని మెట్లకుంట, తుంకిమెట్ల గ్రామాల్లో ఉపాధిహామీ కూలీలకు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రతల గురించి వివరించారు. ఎక్కువ సమయం ఎండలో గడపరాదని, వ్యవసాయదారులు, కూలీలు ఎండలో పనిచేసే ఇతరులు ఉదయం 10 గంటలలోపు, సాయంత్రం 4 గంటల తరు వాత పనులు చేసుకోవాలని, ఒకవేళ ఎండలో పని చేయాల్సి వస్తే ప్రతి గంటకూ చల్లనీ నీటిని తాగాలని, తలకు టోపీ లేదా గుడ్డ కట్టుకో వాలని, ఓఆర్‌ఎస్ ద్రావణం, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మరసం మొద లైన వాటిని తాగుతుండాలని డాక్టర్ సూచించారు. వడదెబ్బ తగిలిని వ్యక్తిని వెంటనే చల్లని ప్రదేశానికి తరలించి గాలి, వెలుతురు బాగా తగి లేట్లు చూడాలని, వెంటనే దవాఖానకు తరలించి చికిత్స అందించాలని వైద్యాధికారి హేమంత్‌కుమార్ అన్నారు. కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకె ట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో శివరాజ్, ఏఎన్‌ఎంలు శ్రీలత, హైమావతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ హేమంత్ కుమార్

కార్డెన్ సెర్చ్..75 మోటర్‌సైకిళ్ల సీజ్

పరిగి, ఏప్రిల్ 4 : పరిగి మున్సిపల్ పరిధిలోని తుంకులగడ్డ, పరిసర ప్రాంతాలలో గురువారం సాయంత్రం నిర్వహించిన కార్డెన్ సెర్చ్ సందర్భంగా 75 మోటర్ సైకిళ్లు, 3 ఆటోలు సీజ్ చేసినట్లు పరిగి డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డి తెలిపారు. తుంకులగడ్డతోపాటు చుట్టుపక్కల ప్రాం తాల్లో గురువారం సాయంత్రం పరిగి డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డి నేతృత్వంలో సీఐ, నలుగురు ఎస్‌ఐలు, 5 మంది ఎఎస్‌ఐలు, 40 మంది హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుళ్లు, 60 మంది ఐటీబీపీ ఫోర్స్ కార్డెన్ సెర్చ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 75 మోటర్ సైకిళ్లు, 3 ఆటోలు సీజ్ చేశామని డీఎస్పీ పేర్కొన్నారు.మద్యం తాగి వాహనాలు నడిపించరాదని, మోటర్‌సైకిళ్లు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని డీఎస్పీ సూచించారు. ఎక్కడైనా గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిగి సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సంతోశ్ పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని వినతి

తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న టీఎస్‌యూటీఎఫ్ సభ్యులు

కొడంగల్, ఏప్రిల్ 4: ఎన్నికల సిబ్బంది సమస్యలు పరిష్కరించాలంటూ టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఒక పోలింగ్ స్టేషన్‌లో 800 లకు పైగా ఓటర్లు ఉన్నట్లయితే అదనంగా ఓపీవోను నియమించాలని కోరారు. మహిళా సిబ్బందికి అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించాలని, పీవో, ఏపీవో, ఓపీఓలకు ఇచ్చే రెమ్యూనరేషన్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పార్లమెంటు నియోజకవర్గాల్లో ఒకే విధంగా ఉండాలని, పోలింగ్ తరువాత ప్రయాణానికి సౌకర్యాలు కల్పించాలని తదితర సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ కొడంగల్ అధ్యక్షుడు బస్సప్ప, ప్రధాన కార్యదర్శి అశోక్‌కుమార్, బొంరాస్‌పేట ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, దౌల్తాబాద్ మండల బాధ్యులు బసంత్, నర్సింహులు, దుద్యాల మండల అధ్యక్షుడు మల్లప్ప, జిల్లా బాధ్యులు ముత్యప్ప, ఆత్మలింగతీర్థ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ సందర్భంగా ప్రత్యేక భద్రత

సిటీబ్యూరో, ఏప్రిల్ 4(నమస్తే తెలం గాణ): రంజాన్ సందర్భంగా ముస్లిం మహిళల భద్రత కోసం ప్రత్యేక ఏర్పాట్లు, పర్యవేక్షణ చర్యలు చేపట్టినట్లు షీ టీమ్స్ వెల్లడించింది. షీ టీమ్స్ ఆధ్వర్యంలో చార్మినార్ వద్ద ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ వ్యాప్తంగా మార్చి నెలలో 66 మంది పోకి రీలను పట్టుకున్నట్లు షీ టీమ్స్ పేర్కొంది. మరో 24 పీటీ కేసులు కూడా నమోదు చేసి, నిందితులను నాంపల్లి కోర్టులో హాజరు పర్చినట్టు అధికారులు తెలిపారు. వీరిలో 8 మందికి న్యాయస్థానం రెండు రోజుల జైలు శిక్ష కూడా విధించినట్లు అధి కారులు తెలిపారు. ఇదిలా ఉండగా.. రంజాన్ సమయంలో షాపింగ్ కోసం బయటకు వచ్చే మహిళల భద్రత కోసం ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి నట్లు హైదరాబాద్ షీ టీమ్స్ అధికారులు పేర్కొన్నారు.

వైభవంగా ధ్వజారోహణం..

కొడంగల్, ఏప్రిల్ 4 : పట్టణంలోని మహాలక్ష్మీవేంకటేశ్వరాలయ 44వ వార్షిక బ్రహ్మోత్స వా లు మూడు రోజులుగా వైభవంగా సాగుతున్నాయి. గురువారం తిరుమల తిరుపతి అ ర్చకులు ధ్వజారోహణానికి ప్రత్యేక పూజలు నిర్వహించి బ్రహ్మాది దేవతలను ఆహ్వానిం చారు. శ్రీవారు శ్రీదేవీభూదేవి సమేతుడై తిరుచ్చి వాహనంలో కొలువుదీరి మాఢ వీధుల్లో ఊరేగి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. రాత్రి స్వామివారిని పెద్దశేష వాహనంలో సుందరంగా అలం కరించి పట్టణ శివారులోని జాతర స్థలం వరకు భక్తుల కీర్తనల మధ్య ఊరేగించారు.

సరైన ఆధారాలు చూపితే..

నగదు విడుదల చేస్తాం

37 కేసుల్లో.. రూ.1.01 కోట్లు రిలీజ్ : జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్

సిటీబ్యూరో, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమి షన్ నిబంధనల మేరకు జిల్లాలో ఇప్పటి వరకు 40 కేసుల్లో రూ.50 వేలకు మించి ఆధారాలు లేని రూ.1.63 కోట్ల నగదును జీడీసీకి సిఫార్సు చేయగా, అందులో 37 కేసులకు సంబంధిం చిన పూర్తి ఆధారాలు ఉన్న రూ.1.01కోట్ల నగదును విడుదల చేసినట్లు జిల్లా ఎన్నికల అధి కారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు. జిల్లాలో రూ. 50 వేలకు మించి ఆధా రాలు లేకుండా తీసుకువెళ్తు రూ.1.63 కోట్ల నగదును 40 మంది నుంచి ఎన్‌ఫోర్స్‌మెంట్ సీజ్ చేసిందని తెలిపారు. సీజ్ చేసిన నగదులో రూ.10 లక్షలు మించి పట్టుబడిన రెండు కేసు లను ఐటీ శాఖకు అప్పగించినట్టు చెప్పారు. ఒక కేసులో సీజ్ చేసిన రూ.3 లక్షల నగదును, సరైన ఆధారాలు సమర్పించనందున విడుదల చేయలేదని, సంబంధిత వ్యక్తులు సరైన ఆధా రాలు చూపించి, డబ్బు విడుదల చేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఈ విషయంలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే జిల్లా గ్రీవెన్స్ కమిటీ చైర్మన్ 9618888110, కమిటీ కన్వీ నర్ మొబైల్ నంబర్ 9177872240లో సంప్రదించవచ్చని తెలిపారు. నగదు సీజ్‌కు గురైన వారు పూర్తి ఆధారాలతో జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలోని రెండో అంతస్తులో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

ముమ్మరంగా తనిఖీలు

రూ.5.31కోట్ల నగదు స్వాధీనం

లోకసభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి అమలులో భాగంగా గ్రేటర్ వ్యాప్తంగా ఫ్లయింగ్ స్క్వాడ్ విస్తృతంగా తనిఖీలు చేస్తున్నది. ఇందులో భాగంగానే ఎన్నికల కోడ్ వచ్చి నప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.5.31 కోట్ల నగదు సీజ్ చేసినట్లు ఎన్నికల అధికారి తెలి పారు. గడిచిన 24 గంటల్లో రూ.27.12 లక్షల నగదు, రూ.8.23 లక్షల విలువజేసే ఇతర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నగదు, ఇతర వస్తువులపై 12 ఫిర్యా దులు రాగా.. వాటిని పరిశీలించి పరిష్కరించినట్లు తెలిపారు. ఆరుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పేర్కొన్నారు. 55 లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు తెలిపారు.

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

బీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

పెద్దేముల్, ఏప్రిల్ 4 : ఆచరణ సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ ప్రభు త్వం ప్రజలను మోసం చేస్తున్నదని.. రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని బీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వే శ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా మంబాపూర్, కందనెల్లి, గాజీపూర్, గొట్లపల్లి, అడికిచెర్ల, పాషాపూర్, తట్టేపల్లి, నాగులపల్లి, గోపాల్‌పూర్, పెద్దేముల్, మారేపల్లి గ్రామాల్లో బీజేపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఎంపీగా నిలిపేందుకు అభ్య ర్థులు లేకపోవడంతో ఇతర పార్టీల వారిని చేర్చుకుని బరిలో నిలు పు తున్నారని ఆరోపించారు. కోట్‌పల్లి ప్రాజెక్టుకు నిధులు విడుదల చేసి పునరుద్ధరించే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి మర్చిపోయారని, కోట్ పల్లి ప్రాజెక్టు నీటిని కొడంగల్‌కు తరలించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ, రమేశ్‌కుమార్, హరీశ్, సందీప్‌కుమార్, కౌన్సిలర్లు శ్రీలత, లావణ్య, లలిత, భద్రేశ్వర్, శిరీష, రజినీకాంత్ పాల్గొన్నారు.

మంబాపూర్‌లో మాట్లాడుతున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి

పేద యువతి వివాహానికి పుస్తె మెట్టెలు అందజేత

పరిగి, ఏప్రిల్ 4: పరిగి పురపాలక సంఘం పరిధిలోని 6వ వార్డు కౌన్సిలర్ బొంబాయి నాగేశ్వర్ గురువారం ఉడిత్యాల వెంకటమ్మ, చంద్రయ్యల కూతురు పెళ్లికి పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉడిత్యాల జంగయ్య, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఎయిర్ టికెట్లు బుక్ చేయాలంటూ..

రూ.71 లక్షలు కాజేసిన చీటర్స్

కమీషన్‌కు ఆశపడి.. బ్యాంకు ఖాతాలు అందించిన నలుగురు యువకుల అరెస్టు

సిటీబ్యూరో, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): సైబర్‌నేరగాళ్లతో చేతులు కలిపి 10 శాతం కమీ షన్‌కు బ్యాంకు ఖాతాలు అందజేస్తున్న హైదరాబాద్‌కు చెందిన నలుగురు యువకులను సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. సైబర్‌క్రైమ్ డీసీపీ కవిత కథనం ప్రకారం.. సికింద్రాబాద్‌కు చెందిన బాధితుడిని టెలిగ్రామ్‌లో సైబర్‌నేరగాళ్లు సంప్రదించారు. ఆన్‌లై న్‌లో ఎయిర్‌లైన్స్ టికెట్లు బుక్ చేయాలని సూచించారు. ముందుగా లాట్స్ బుక్ చేయా లని, ఆ తరువాత యాప్‌లో ఆటోమెటిక్‌గా మీకు లాభంతో మీరు పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చేస్తుందంటూ నమ్మించారు. ఒక లింక్‌ను పంపించి, బాధితుడికి మాయమాటలు చెప్పి రూ.71,61,010 మోసం చేశారు. బాదితుడిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కొని ఇన్‌స్పెక్టర్ ఎస్.నరేశ్ బృందం దర్యాప్తు చేపటింది. బాధితుడు డబ్బు డిపాజిట్ చేసిన బ్యాంకు ఖాతాలను పరిశీలించగా.. అవి హైదరాబాద్‌లో ఉన్నట్లు తేలింది. దీంతో గచ్చిబౌ లికి చెందిన పూజారి దామోదర్, కొండాపూర్‌కు చెందిన శ్రీకాంత్‌రెడ్డి, అంకె శ్రీచేతన్, నూన్న నరేందర్‌కు చెందిన బ్యాంకు ఖాతాలుగా గుర్తించి, ఈ నలుగురిని అదుపులోకి తీసు కొని విచారించారు. సైబర్‌నేరగాళ్లు జింగ్, కాశ్యప్‌కు తాము బ్యాంకు ఖాతాలు అందిస్తు న్నామని, తమ ఖాతాలో డిపాజిట్ అయిన సొమ్ముకు 10 శాతం కమీషన్ ఇస్తున్నారని విచారణలో వెల్లడించారు. నిందితుల గురించి ఆరా తీయడంతో.. దేశ వ్యాప్తంగా 34 కేసు లతో ఈ నలుగురికి సంబంధం ఉన్నదని, తెలంగాణలో కూడా 4 కేసులు ఉన్నట్లు పోలీ సులు గుర్తించారు. ఈ మేరకు ఈ నలుగురిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ

కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను అందజేస్తున్న వైద్య , ఉపాధిహామీ సిబ్బంది

కులకచర్ల, ఏప్రిల్ 4 : ఉపాధిహామీ కూలీలకు వేసవి దృష్ట్యా ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నట్లు సీహెచ్‌వో చంద్రప్రకాశ్ తెలిపారు. మండల పరిధిలోని గోరిగడ్డతండాలో గురు వారం కులకచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలు ఎండకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు, వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు ప్రతి గ్రామంలో ఉపాధిహామీ కూలీలకు ఓఆర్‌ఎస్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★Wanted Agents, Associates Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253.
NT-311882-All

LOST

★I, MALLEPALLY KIRANMANI, D/o. Mallepally Venkat Reddy, R/o. H.No. 40-254/1/2, Raghavendra Nagar, Moulali, Hyderabad, T.S. I Lost My Original Passport No. S1958518 on 26-03-2024 while travelling by Bus towards Hayathnagar from Pedda Amberpet. If anyone found, please Call: 9949423274.
NT-327993

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదాతలు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఫార్మా కంపెనీపై డీసీఏ దాడులు

రూ.23.93 లక్షల ఔషధాలు సీజ్

సిటీబ్యూరో, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): అనుమతి లేకుండా ఔష ధాలు తయారు చేస్తున్న ఓ ఫార్మా కంపెనీపై డ్రగ్ కంట్రోల్ అథారిటీ (డీసీఏ) అధికారులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో రూ.23.93 లక్షల విలువజేసే ఔషధాలు, తయారీకి వినియోగించే ముడి పదార్థా లను సీజ్ చేశారు. డీసీఏ డీజీ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం... జీడిమెట్లలోని సుభాష్‌నగర్‌లో 'ఒవైడ్ ఫార్మాకెమ్ ప్రై.లి.' పేరుతో ఔష ధాలను తయారు చేస్తున్నారు. అయితే, అక్కడ తయారు చేస్తున్న ఔష ధాలకు డీసీఏ నుంచి ఎలాంటి అనుమతి లేదు. సమాచారం అందు కున్న డీసీఏ అధికారులు ఈ నెల 3, 4 తేదీల్లో ఒవైడ్ ఫార్మాకెమ్‌పై దాడులు జరిపారు. ఈ దాడుల్లో ఔషధాల తయారీకి సంబంధించిన 19 డ్రమ్ములను గుర్తించారు. వాటిలో 87 కిలోల ఇట్రాకనజోల్, 35 శాతం పెల్లెట్స్, 800 కిలోల యాక్టివేటెడ్ చార్‌కోల్ 250 ఎంజీ, సిమె థికన్ 80 ఎంజీ పెల్లెట్స్ ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు రూ.23.93ల క్షల విలువజేసే ఈ ఔషధాలకు సంబంధించిన 19 డ్రమ్ములను సీజ్ చేయడమే కాకుండా.. ఔషధాలకు సంబంధించిన నమూనాలను కూడా సేకరించారు. ఈ దాడుల్లో కుత్బుల్లాపూర్ డీసీఏ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. విజయ్ గోపాల్, జీడిమెట్ల డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఎ.సరిత, కుత్బుల్లాపూర్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఇ. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

సిటీబ్యూరో, ఏప్రిల్ 4 (నమస్తే తెలం గాణ): హాష్ ఆయిల్, ఎల్ఎస్‌డీ బ్లాట్స్ విక్ర యిస్తున్న ఇద్దరిని హైదరాబాద్ నార్కొ టిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్, అఫ్జల్‌గంజ్ పోలీసులు కలిసి అరెస్టు చేశారు. ఆంధ్రప్ర దేశ్‌లోని అనకాపల్లికి చెందిన బండారు యశ్వంత్ 2014లో హైదరాబాద్‌కు వచ్చి.. బీటెక్ పూర్తి చేశాడు.ఆ సమయంలోనే గం జాయికి అలవాటు పడ్డాడు.ఈ క్రమంలోనే సికింద్రాబాద్ నివాసి కార్తీక్‌తో పరిచయం ఏర్పడింది. వీరిద్దరిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి లీటర్ హాష్ ఆయిల్, ఐదు ఎల్ ఎస్‌డీ బ్లాట్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

ఆఖరు శుక్రవారం

ప్రత్యేక ప్రార్థనలు

మక్కా మసీదు పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

సిటీబ్యూరో, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): రంజాన్ మాసం ఆఖరు శుక్రవారం (జుమ్మత్ ఉల్ విద) మక్కా మసీదు వద్ద నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు చార్మినార్, మదీనా, ముర్గీచౌక్, రాజేశ్ మెడికల్ హాల్, శాలి బండ రోడ్లను మూసేసి, ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్టు నగర ట్రాఫిక్ అదనపు సీపీ తెలిపారు. నిర్ణీత సమ యంలో ఆయా రూట్లలో వెళ్లే ట్రాఫిక్‌ను చార్మి నార్ పరిసర ప్రాంతాలో మళ్లింపు చర్యలు చేపడు తున్నట్లు వెల్లడించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి/తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962